# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ

## జిల్లా కార్యాలయము, కాకినాడ.

రిఫ్. నెం.పి.డి.ఎస్/ రవాణా II/5(5)2017-18, తేది.30.06.2017

**టెండరు ప్రకటన**

తూర్పుగోదావరి జిల్లాలోని పౌరసరఫరాల సంస్థ యొక్క కాకినాడ, పెళంగి, ద్రాక్షారామ, ముమ్మిడివరం మరియు అమలాపురం మండల స్థాయి అనుబంధ గోదాముల నుండి వాటికి జతపరిచిన మండలములలో గల అన్ని చౌకధరల దుకాణములకు మరియు ప్రభుత్వ హాస్టల్సుకు నిత్యావసర సరుకులను డోర్ డెలివరీ చేయునిమిత్తము అనగా రెండవ దశ రవాణా కాంట్రాక్టర్లను ది.31.03.2018 న అంతమయ్యే 2017-18 సంవత్సరములకు మండల స్థాయి గోదాములకు నియమించుటకుగాను టెండర్లు కోరబడు చున్నవి. జిల్లామేనేజరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కాకినాడ వారి పేరున రూ.2,000/- డి డి చెల్లించి టెండరు ప్రక్రియ వివరములు మరియు విది విధానములు టెండరు ఫారము తో పాటు **ది.01.07.2017** నుండి కార్యాలయ పనిదినముల యందు పొందవచ్చును.

| వరుస సంఖ్య | మండల స్థాయి గోదాము | సుమారుగా రవాణా చేయు సరుకు టన్నులలో | జతపరచిన మండలములు |
|---|---|---|---|
| 1 | కాకినాడ | 2560.277 | కాకినాడ (అర్బన్), కాకినాడ (రురల్), పెదపూడి మరియు తాళ్లరేవు |
| 2 | పెళంగి | 684.655 | కరప మరియు కాజులూరు |
| 3 | ద్రాక్షారామ | 773.215 | రామచంద్రాపురం మరియు కె.గంగవరం |
| 4 | ముమ్మిడివరం | 949.968 | ముమ్మిడివరం , కాట్రేనికోన మరియు ఐ.పోలవరం |
| 5 | అమలాపురం | 1761.366 | అమలాపురం, అయినవిల్లి, ఉప్పలగుప్తం, అంబాజీపేట మరియు అల్లవరం |

టెండరులో పాల్గొను టెండరుదార్లకు కనీసము రెండు మండలాలు కలిగిన మండల స్థాయి గోదాముల నుండి రవాణా చేయుటకు 30 టన్నుల సామర్ధ్యము గల 3 స్వంత వాహనములు కలిగి యుండవలెను మరియు 3 లేదా అంతకంటే ఎక్కువ మండలాలు కలిగిన మండల స్థాయి గోదాముల నుండి రవాణా చేయుటకు 30 టన్నుల సామర్ధ్యము గల 3 స్వంత వాహనములు కలిగియుండి 30 టన్నుల సామర్ధ్యము గల అద్దె వాహనములు అదనముగా కలిగి యుండవలెను.

రెండవ దశ రవాణా కాంట్రాక్టర్లు అందరు విధిగా తమ వాహనములకు అమర్చిన GPS యంత్రమునకు గాను ప్రతి వాహనమునకు నెలకు రూ.599/- అద్దెను స్టేజి II రవాణా బిల్లు నుండి మినహాయించబడును మరియు GPS యంత్రము పోగొట్టుకున్న లేదా ఉద్దేశ్య పూర్వకముగా తొలగించిన ప్రతి యంత్రమునకు రూ.6,000/- విధిగా వసూలు చేయబడును మరియు సదరు GPS యంత్రాలు పనికిరాకుండా చేసినయెడల సివిల్ / క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

ఆశక్తి గల వ్యక్తులు దరఖాస్తు ధర (తిరిగి చెల్లింపబడని) రూ.2,000/- (అక్షరముల రెండు వేల రూపాయలు మాత్రమే) పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో జిల్లా మేనేజర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, కాకినాడ వారి పేరున చెల్లించి **ది.01.07.2017 తేదీ నుండి ది.07.07.2017 మధ్యాహ్నం 12.00 గం.** వరకు కార్యాలయమునందు టెండరు ఫారం మరియు నియమ నిబంధనలు పొందవచ్చు. మరియు టెండరు ఫారము పొందుటకు 3 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు విధిగా జతపర్చవలెను.

ధరావతు సొమ్మును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, కాకినాడ వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో కాకినాడలో చెల్లుబాటు అగునట్లు గా తీసుకొని టెండరు ఫారముతో పాటు జతపర్చవలెను. టెండరు విజేతదారులు ఈ క్రింది తెలిపిన ప్రకారము సెక్యూరిటీ డిపాజిట్ మరియు బ్యాంకు గ్యారంటీ లు జిల్లా మేనేజర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, కాకినాడ వారికి అగ్రిమెంట్ తో పాటు చెల్లించవలసి యుండును.

| **మండలస్థాయి గోదాము నిత్యావసర నగదు ధరావత్తు రూ. లలో** | **నగదు ధరావతు రూ. లలో** | **సెక్యూరిటీ డిపాజిట్ రూ. లలో** | **బ్యాంక్ గ్యారంటీ రూ. లలో** |
|---|---|---|---|
| 500 మెట్రిక్ టన్నుల వరకు | 50,000/- | 1,50,000/- | 1,75,000/- |
| 501 మెట్రిక్ టన్నుల నుండి 800 మెట్రిక్ టన్నుల వరకు | 75,000/- | 1,75,000/- | 2,25,000/- |
| 800 మెట్రిక్ టన్నుల పైబడి | 1,00,000/- | 2,50,000/- | 3,50,000/- |

## <u>టెండరు షెడ్యూలు</u>

| | | |
|---|---|---|
| 1 | టెండరు ఫారము అమ్మకము చివరి తేదీ, సమయము | ది.07.07.2017 మధ్యాహ్నము గం.12.00 వరకు |
| 2 | టెండరు ఫారము దాఖలు చేయుటకు చివరి తేదీ, సమయము | ది.07.07.2017 సాయంత్రము గం.5.00 వరకు |
| 3 | టెండర్లు తెరచు తేదీ, సమయము | ది.10.07.2017 మధ్యాహ్నం గం.3.00 లకు |

వివరములకు మరియు టెండరు షెడ్యూలుకు జిల్లా మేనేజర్, పౌరసరఫరాల సంస్థ, కాకినాడ వారిని సంప్రదించవలెను.

**సం/- ఎ. మల్లికార్జున,**
జాయింటు కలక్టరు మరియు
వృత్తిరీత్యా కార్యనిర్వహణ సంచాలకులు,
రాష్ట్రపౌరసరఫరాల సంస్థ, కాకినాడ.